REG.No.M.2185 RE G-N.No45

The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H E H The Nizam's Dominions.

గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపబడును

హైదరాబాదు—దక్కను

GOLAKONDA PATRIKA. HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర ఆశ్వీయుజశు॥ ౩ బుధవారము **24—9—30** {సంచిక ౩౪

ఏజెంట్లు కావలయును

మా పత్రికకు చందాదారులను కూర్చుటకు దిగువ స్థలములలో ఏజెంట్లుకావలయును:—

౧. సికింద్రాబాదు, ౨.భువనగిరి, ౩. జనగామ, ౪. వరంగల్లు, ౫. మహిబూబాబాదు ౬. ఖమ్మం, ౭. వికారాబాదు, ౮.మహిబూబునగరు ౯. నిజామాబాదు,౧౦. బెజవాడ. ౧౧ కరీంనగరము, ౧౨. నాందేడు, ౧౩. గుల్బర్గా, ౧౪.సూర్యాపేట,౧౫.మిర్యాలగూడెం, ౧౬.దేవరకొండ, ౧౭.ఆసిఫాబాదు

వివరములకై దిగువవారికి వ్రాయుడు.

మేనేజరు
గోలకొండ పత్రిక
త్రూపుబజారు హైదరాబాద్ దక్కన్.

మహాలయ అమావాస్య వలన సోమవారము నాడు కార్యాలయమునకు సెలవొసగుటచే యిది మిది పేజీలు మాత్రమే ప్రకటింపబడినవి.

వ్యవస్థాపకుడు

గోలకొండపత్రిక

ప్రమోదూత నామ సం॥ ఆశ్వయుజ శు॥ ౨

బుధవారము

మహారాజా బహదుర్ సూచనలు

రెడ్డిగ్రంథాలయ ప్రారంభోత్సవ సందర్భమున మహారాజా సర్ కృష్ణప్రసాద్ బహాదురొసగిన భావగర్భితమైన యుపన్యాసము గతసంచికలో ప్రకటించియుంటిమి. మహారాజాగారందు సూచించిన విషయములు ప్రతివ్యక్తి గమనింపదగియున్నవి ముఖ్యముగ విద్యాభివృద్ధికై వారు సెలవిచ్చిన దిగువ వాక్యములు విద్యాశాఖవారును ప్రజలును గమనింపవలయును.

"ఒక కుటుంబము లేక జాతియు తన విద్యావసరములను ప్రభుత్వమువారి అవకాశమున కొప్పగించి యుండజాలదు వ్యక్తి పరముగను, సమిష్టిగను, దేశమందలి ప్రతిభాగమునను, ప్రతిజాతియందును, విద్య సామాన్యముగ జేయుటకును, దేశీయుల విద్యాభూషణముచే ప్రకాశింప జేయుటకును తీవ్రమైన కృషి సంపూర్ణావసరమై యున్నది"

పై వాక్యములను దీర్ఘముగా నాలోచించిన విద్యాప్రచారమునకు ప్రజలెట్లు కృషి సలుపవలయునో విదితమగును. జనసామాన్యమున విద్యాప్రచారమునకు ప్రభుత్వము పూనుకొనకున్నను, ప్రజలు స్వయముగా పాటుపడవలయునని, దీని వలన తేలుచున్నది అనగా ప్రభుత్వమువారు ప్రజల విద్యావసరములు తీర్చుటకు విరివిగా పాఠశాలలు స్థాపించని యెడల ప్రజలే ఈకార్యమును నిర్వహించవలయును ఖాన్గిపాఠశాలలు స్థాపించి తమ బాలబాలికలకు విద్య గఱపింప వచ్చును కాని విద్యాప్రియులును, కవివరేణ్యులును, ప్రభుత్వ సభాధ్యక్షులును, అగు మహారాజా బహాదురు అభిప్రాయమునకును, విద్యాశాఖవారి ఖాన్గి పాఠశాలల గష్తీకిని ఎట్టి సామ్యము గనుపడుట లేదు రాష్ట్రమునందెటకిని, సర్వవ్యవహారములకును, బాధ్యులగు మహారాజా బహాదురు ఖాన్గిపాఠశాలలు పెట్టుకొన వచ్చునని అభిప్రాయపడుచున్నారు కాని విద్యాశాఖవారు ఇట్టి పాఠశాలలను నెలకొల్పరాదని ఆజ్ఞాపించుచున్నారు కొందఱికి నిషేధము అన్ని పాఠశాలలందొకేపద్ధతి యుండుటకై ఉంచబడినదనియు, కొందఱు పాఠశాలలస్థాపించి ద్వేషభావముల ప్రచారము చేయుచుండునట్లు ఈ నిర్బంధ మేర్పడినదనియు, వాకొనెదరు. కాని మహారాజాగారికి అభిప్రాయములు తెట్టకుండెనా? లేక వారికి విద్యాశాఖ గష్తీగూర్చి తెలియదా? ఈ గష్తీ వీరు ప్రభుత్వసభాధ్యక్షులుగనున్న కాలమున జారీ చేయబడలేదు. అంతేకపూర్వమే విద్యాశాఖవారి కోరికపై ప్రభుత్వసభవారనుమతి నొసంగిరి. అయినను ప్రజలు విద్యామహాసభలయందేను, ఇతరసభల ద్వారానో, విజ్ఞప్తులు సంపుకొనుటచే మన కృష్ణప్రసాద్ బహాదురుకి గష్తీగూర్చి తెలిసియే యున్నదనియు మావిశ్వాసము కాని వారీగష్తీ అనవసరమేయని భావించుచున్నట్లు పైవాక్యములవలన విదితమగుచున్నది. లేనిచో ప్రభుత్వమువారి తీరిక కాలమున కొప్పగించి యుండజాలదు" "వ్యక్తిపరముగ సమిష్టిగ ప్రయత్నించవలయును." అనువాక్యములను నుడివియుండెడివారుకారు కనుక మన ప్రభుత్వ సభాధ్యక్షులు నిజముగ జనసామాన్యమునందు విద్యావ్యాపనము కోరినచో విద్యాశాఖవారి ఖాన్గిపాఠశాలలకు సంబంధించిన గష్తీని వెంటనే రద్దుచేయించవలయును

ఇంతియకాక మహారాజా బహాదురు మరియొక విషయమునుకూడ సూచించిరి.—

"గ్రామములలో విద్య వ్యాపింపజేయుటకు కొన్ని స్థలములలో ప్రాథమికవిద్య నిర్బంధ పరచుటకు [illegible] సంధించిన సమస్య [illegible] ఆలోచనలో యున్నది"

నిజముగ పై రెండువిషయములను ప్రభుత్వము వారమలునకు దెచ్చినచో కొన్ని సంవత్సరముల లోనే విద్యావంతుల సంఖ్య హెచ్చగలదు కొందఱు నిర్బంధ మనవసరమని తలంచెదరు. కాని ఏరాష్ట్రమునందైనను, ఏజాతియందైనను, నిర్బంధము లేనిది విద్యవ్యాపి చెజాలదు ఈ నిర్బంధమును ప్రభుత్వమువారేకాని, లేక స్థానికసంఘముల ద్వారానేకాని, అమలులోనికి దేవచ్చును మనదేశమితర నాగరికరాష్ట్రములతో సరిసమానమగుటకు ప్రస్తుత స్థితిగతులనుబట్టి విద్యాప్రచారమునకన్న మరొండు ప్రాముఖ్యమైన విషయము లేదు ప్రజల ధర్మముగూర్చి కూడ సర్ కృష్ణప్రసాదుగారు సెలవిచ్చియున్నారు. దిగువవాక్యములపై ప్రతివ్యక్తి శ్రద్ధవహించవలయును.

"ప్రభుత్వము చాలకృషి చేయుచున్నది. మంచి చేయగలదు. కాని ప్రభుత్వమువారి విధానములనుండి లాభము పొందుటకై ప్రయత్నించుట ప్రజల ధర్మము"

మాచితి రా! ప్రభుత్వము వారు ప్రజలలో విద్య వ్యాపింపజేయుటకు ఏటేట ౭౦ లక్షల రూపాయిలు వ్యయము చేయుచున్నారు ఈ ధనము వృథా కాకుండ దానినుండిసరియైనలాభముపొందుట ప్రజల విద్యుక్త ధర్మము ఏదేనిలోపములున్న యెడ ప్రభుత్వమునకు దెలుపవలయును మన ప్రభుత్వమువారు విద్యాప్రియులును, ఉదార స్వభావులును, కనుక మన కోర్కెలపై తప్పక శ్రద్ధవహింతురు మహారాజా బహాదురు అమూల్య హితవుపై విద్యాశాఖవారును విద్యాభిమానులును తగు శ్రద్ధ వహించెదరు గాక!

ఆంధ్రపత్రికాధిపతుల విడుదల

ఆంధ్ర పత్రికాధిపతులును, దేశోద్ధారకులును అగు కాశీనాథుని నాగేశ్వరరావు పంతులుగారు విడుదల చేయబడిరని తెలిసి సంతసించుచున్నాము ఆంధ్రదేశము నాయకులలేమిచే అంధకారబంధురమైయున్న నీసమయమున పంతులుగారు సమరరణరంగమున ప్రవేశింపగలుగు టెంతయు ప్రాముఖ్యమైన విషయము. వీరు వయోవృద్ధులైనను, యుత్సాహములోను, దేశసేవలోను, యువకుల కెంతమాత్రము తీసిపోరు. పంతులుగారు చిక్కిపోయిరని తెలిసి చింతిల్లుచున్నాము ఐనను ఆరోగ్యము పొందినవెంటనే నాయకత్వమువహించి ప్రస్తుత మాంధ్రదేశమున వ్యాపించియున్న నిరుత్సాహమును తొలగించి, ఉత్తేజము కలిగించెదరని ఆశించెదము

జిల్లా ఖబరు

సహాయ తాలుక్దారులు

సహాయ తాలుక్దారులు బందోబస్తులో పనిచెప్పు కొఱకు [illegible] ఆజ్ఞ [illegible] దిగువ డివిజనులకు పంపబడెను

౧ మహమ్మదు [illegible] సా॥ చెన్నూరు

౨ సయ్యద్ [illegible] జగిత్యాల

తెహసీల్దారుల మార్పులు

౧ బషీరొద్దీన్ సా॥ తహసీల్దారు మిర్యాలగూడెము నుండి బీదరు జిల్లా మద్నూరు మార్చబడిరి

౨ అబ్దుల్ హమీద్ సా॥ ఉమ్రాబాదు మహదేవపూరు తహసీల్దారులుగను

౩ నజీరొద్దీన్ అహమదు సా॥ చెన్నూరునుండి కల్వకుర్తికిని

౪ అబ్దుల్ హఫీజ్ సా॥ పరకాలకును

౫ బహావొద్దీన్ అలీఖాన్ నల్లగొండ నుండి ఉట్నూరుకు

౬ నూరుల్ హసన్ సా॥ పర్కాలనుండి పాల్వంచకు

౭ జేనులాబొద్దీన్ రజవీ మక్తల

౮ మహమ్మదు అంజదుల్లాఖాన్ సా॥ అశ్వారావుపేటనుండి పర్కాలకు

౯ అమీర్ అహమదు సా॥ నల్లగొండకు

౧౦ గులాందస్తగీరు సా॥ చెన్నూరునుండి జనగామకు

౧౧ జగదీశ్వరప్రసాదు గారు ఉమ్రాబాదు చెన్నూరు

౧౨ సయ్యదు అలీ మహమ్మదు మిర్యాలగూడెము

౧౩ సయ్యదు అహమదు సా॥ మధిర

౧౪ రహీంఖాన్ సా॥ పేష్కారు ప్రస్తుతము వీరు తహసీల్దారులుగ నియోజింపబడిరి

విద్యాశాఖ

అబ్దుల్ అజీజ్ సా॥ బి ఎ బి టి బోధనాభ్యసన శాలకును వైద్యనాథ అయ్యర్ గారు నిర్మల హైస్కూలు ప్రిన్సిపాలుగను, రామచంద్రరావు గారు ఔరంగాబాదు కాలేజికిని బహదురలీఖాన్ సా॥ బి ఏ తాత్కాలికముగ జాగీర్దారు కళాశాలకును మార్చబడిరి

ఢక్కా అల్లరులు వాని ప్రాముఖ్యత

రవీంద్ర కవీంద్రుని అభిప్రాయము

డాక్టరు రవీంద్రనాథ ఠాగూరుగారు స్పెక్టేటర్ పత్రికయందిట్లు వ్రాయుచున్నారు —

ప్రస్తుత పరిస్థితులగూర్చి భారతదేశమునందలి బ్రిటిషు వారి ప్రభుత్వముగూర్చి నాకు విచిత్రమయిన యూహలు కలుగుచున్నవి. ఢక్కాలో కొలది కాలముక్రింద అల్లరులు జరిగెను నాకందిన వార్తల ననుసరించి పోలీసువారు పోకిరిమూకలను గూర్చి [illegible] లేక మతకక్ష్యలను వ్యాపించుటకు తోడ్పడినటుల తోచుచున్నది యూరోపియనుల మోటారు ప్రమాదము జరిగిన అన్ని పత్రికలలో ప్రకటింపబడును కాని ఇట్టి అల్లరులు ఢక్కాలో జరిగియున్నను ఒక ఇంగ్లీషు పత్రికలో ఈవిషయమును గూర్చి ఒక అక్షరమయినను ప్రకటించలేదు చనిపోయినవారి సంఖ్యయు, ఆస్తినష్టమును ప్రజల కష్టములును ఆపారము కాని వీనికన్న విచిత్రమయిన మౌనము అవలంబించబడినది ఒక ఆంగ్లేయుడు గాయముపొంది యుండినను, లేక ఆంగ్లేయుల వ్యాపారములలో కొంత కలిగినను ఇదేవిధముగ మౌనము వహించి యుండెడివారా? [illegible] బ్రిటిషువారికి మనపై యెట్టిశ్రద్ధ లేదని విదితమగుచున్నది.

బ్రిటిషువారు భారతదేశమునందు అధికారము స్థాపించుటకు బలము ఇట్టి దౌర్జన్యముల నెనను అప్పుడప్పుడు ఆవసరముకన్న హెచ్చుగ నేయుచున్నది బ్రిటిషుజాతికి తమజాతి అధికారులపై చాల విశ్వాసము కలదు. కాని వారి శక్తి శౌర్యములనెట్టి గుర్తించజాలరు వారిగూర్చి మనకేమీ దేని సాక్ష్యమొసగిన అది బట్టబయలు చేయబడును ఇట్టి స్థితియందైనను మనవారిపై విశ్వాసముంచవలయును

ఇంతవరకు జరిగినదానివలన ప్రజలవిశ్వాసము గోల్పోయిరి. కాని ఈ ఢక్కా పరిస్థితులు తెలుపుటకే మనమెదుర్కొ

వినాన్నారా?

జయకరుగారు రోడుకమిటీ అధ్యక్షులు అందు వీరు మంచి రోడ్లు దేశాభివృద్ధికి మార్గములనియు నివి దేశమున కవసరమనియు వ్రాసియున్నారు కాని సైనిర్యెరవాడరోడ్లకు మార్గము చూపలేదు

*   *   *

ఇపుడు జయకరుగార్లు రౌండుటేబిలు రోడు పట్టినా రు ఇంతకు పూర్వము మలబారు పర్వతమునందలి వింటరు రోడుకు తిరిగివచ్చిరి ముందు వీరు యేరోడునకు పోవుదురో!

*   *   *

సత్యాగ్రహోద్యమము దేశమునందంతటను శాంతికలిగించెనని జిన్నా సా॥ తలంచుచున్నారు కాని యీశాంతి వారి యందు గలిగిన మార్పులకన్న గొప్పదికాదు

*   *   *

బొంబాయి చీఫుప్రెసిడెన్సి మేజస్ట్రీటు ఒక సైనికుడు దొంగతనముచేయ కోర్టు శేచినంతవరకు జేలునందుంచుట కాజ్ఞనొసగెను కాని విదేశవస్త్రములను బహిష్కరించుడని ప్రోత్సహించిన సత్యాగ్రహులకు నాలుగునెలల కఠినశిక్ష విధించుచున్నాడు

*   *   *

పాపము వృద్ధస్త్రీయగు ఒక జస్టిసుకు అంధురాలనెదరు. బొంబాయినందు సత్యాగ్రహుల ప్రచారమువలన ఇంకను అంధురాలయ్యెను.

*   *   *

సర్ మహమ్మదుషఫీ వారి కుమారుడు కుమార్తెయును రౌండుటేబిలు మహాసభ ప్రతినిధులుగా ఎంచనుకేగుచున్నారు ఇతర ప్రతినిధులు … తో సభనవమ్మనిజవ్యానించిన బాగుండును ఈ కొరకేను నిజాంరాష్ట్ర ప్రభుత్వము తీర్చుచున్నందుకు ప్రశంసనీయము

*   *   *   *   *

కలకత్తా ప్రభుత్వమువారు ప్రస్తుత రాజకీయ యుద్యమము లకు తోడ్పడుచున్న స్థానిక సంఘముల గ్రాంటును ఆపివేయుదుమనియు సంఘముల రద్దుచేయుదుమనియు ప్రకటించియున్నారు.

*   *   *   *   *

సౌథాంప్టన్ సూపర్ మేరీన్ యంత్రాలయమున 3200 అశ్వ శక్తి గలదియు నలుబదిమంది నెక్కించుకొనుటకు తావుగలదియునగు నొక పెద్ద విమానము నిర్మింపబడినది.

*   *   *   *   *

లండను నగరమందలి యొక దేవాలయమున నొక స్త్రీ యుద్యోగముపై నియమింపబడెను.

ఈమె ఏ యింటికివెడలినను ఆ యింటి గదిలోని గడియారము తప్పక ఆగిపోవుచుండెను. ఇందువలన ఆ స్త్రీని పరీక్షించిరి కొంతనుండి చర్మములోనుండు నసహాద పదార్థములనిలన పలువిధములగు లోహముల యుండుటే మార్పుగలుగుచుండునని డాక్టరు తెలిపెను.

*   *   *   *   *

పంజాబునందు … కౌన్సిలు సభ కష్టనుబుగ నిలచి జయమొందిరి. ఇంతవరకు … జయమొందియుండెనుకదా! ఇపుడు … అధిక సమ్మతులు … జయమొందెను.

కరాచీలో నొక మాచీ (సంగరి) శాసన సభకెన్నుకొనబడెను.

*   *   *   *   *

ఇండియా ప్రభుత్వము … కొంతపెండి విక్రయించుచున్నారు.

*   *   *   *   *

… జిల్లాలో … నిర్బంధింపబడిరి.

*   *   *   *   *

… ప్రాంతములో ఇపుడు శాంతి నెలకొల్పబడినది

*   *   *   *   *

వివిధవార్తలు

మరణ శిక్షలు

రష్యా ప్రభుత్వమువారు యెనమండుగురికి స్వర్ణ రజత దేశలాభములు ప్రోగుచేసిరని మరణశిక్షనొసగిరి. రతరా గురిని … నుండి వెడలగొట్టిరి

సత్యాగ్రహ సంఘాధ్యక్షులు

రాంమాయి కద్దూరుగారు అరెస్టు చేయబడుటచే వారి స్థానమున చందుహాదు నియమింపబడిరి.

కలకత్తా యునివర్సిటీపై దాడి

కలకత్తా యూనివర్సిటీపై పోలీసు దాడిగూర్చి విచారించుటకు శిష్టసభయు కార్యనిర్వాహక సభయును కలిసి నొక విచారణ సంఘమును ఏర్పాటు చేసియుండెను. కమిటీవారు పోలీసువారి చర్యలను అన్యాయమని అభిప్రాయపడిరి.

అలెగ్జాండరుగారు

వీరు కొన్నిరోజులనుండి సంధికై ప్రయత్నించుచున్నారు కదా! వీరు నైని చెరసాలకు వెడలి జవాహరిలాలు గారిని సందర్శించుటకై కోరగ జైలు అధికారులు అనుమతి నొసగలేదు. మోతీలాలుగారిని దర్శించుటకు మస్సూరి వెడలియున్నారు.

రాందాసు గాంధీగారు

మహాత్మాజీపుత్రులగు వీరు సెప్టెంబరు ౨౦ వ తేదిని సబర్మతీ జేలునుండి విడుదల చేయబడిరి.

గాంధీ జయంతి

మహాత్మాజీ జయంతి కలకత్తా బొంబాయి అహమదాబాదు సూరతు మున్నగు పట్టణములలో జరుపబడినది. కొన్ని పట్టణములలో స్వదేశీ ప్రదర్శనముల నెలకొల్పి గాంధీవారము జరుపబడుచున్నది.

కా. నాగేశ్వరరావుగారు

వీరిని శనివారమువారుదయము జేలునుండి విడుదల చేయగనే పొటావుపైన మద్రాసుకువచ్చిరి. ఆంధ్ర పత్రికా కార్యాలయోద్యోగులు వీరికి సన్మానించిరి? ప్రశంసాపద్యములు చదువబడెను. దానికి పంతులుగారు తగుజవాబు నొసగిరి.

వినారా?

జయకరుగారు రోడుకమిటీ అధ్యక్షులు అంచు వీరు మంచి రోడ్లు దేశాభివృద్ధికి మార్గములనియు నివి దేశమున కవసరమనియు వ్రాసియున్నారు కాని స్వరాజ్యమునకు రోడ్ల మార్గము చూపలేరు

* * *

ఇపుడు జయకరుగారు కౌండు సిలు రోడు పట్టినారు ఇంతకు పూర్వము మలబారు పర్యటనమునందలి వింటరు రోడును తిరిగివచ్చిరి ముందు వీరు యేరోడునకు పోవుదురో?

* * *

సత్యాగ్రహోద్యమము దేశమునందంతట అశాంతి కలిగించెనని జిన్నా సా॥ తలంచుచున్నారు కాని యీ అశాంతి వారియందు గలిగిన మార్పులకన్న గొప్పదికాదు

* * *

బొంబాయి చీఫ్ ప్రెసిడెన్సీ మేజస్ట్రేటు ఒక సైనికుడు దొంగతనముచేయ కోర్టు లేచినంతవరకు జేలునందుంచుట కాజ్ఞనొసగెను కాని విదేశవస్త్రములను బహిష్కరించుడని ప్రోత్సహించిన సత్యాగ్రహులకు నాలుగునెలల కఠినశిక్ష విధించుచున్నారు

* * *

పాపము వృద్ధస్త్రీయగు కస్తూరిబాయి అంధురాలనెదరు• బొంబాయియందు సత్యాగ్రహుల ప్రచారమువలన ఇంకను అంధురాలయ్యెను•

* * *

సర్ మహమ్మదుషఫీ వారి కుమారుడు కుమార్తెయును రౌండుటేబిలు మహాసభ ప్రతినిధులుగా అంపనుకేగుచున్నారు ఇతర ప్రతినిధులు [illegible] యముతో సభకువచ్చినిది వ్యానించిన బాగుండును ఈ కొరతను నిజాం రాష్ట్ర ప్రభుత్వము తీర్చుచున్నందుకు ప్రశంసనీయము

* * * * *

కలకత్తా ప్రభుత్వమువారు ప్రస్తుత రాజకీయ యుద్యమములకు తోడ్పడుచున్న స్థానిక సంఘముల గ్రాంటును ఆపివేయుదుమనియు సంఘముల రద్దుచేయుదుమనియు ప్రకటించియున్నారు•

* * * * *

సౌథాంప్టన్ [illegible] మేకీలా యంత్రాలయమున 3200 అశ్వ శక్తి గలదియు వలుబడిమంది గూర్చుండుటకు తావుగలదియునగు నొక పెద్ద విమానము నిర్మింపబడినది.

* * * * *

లండను నగరమందలి యొక దేవాలయమున నొక స్త్రీ యుద్యోగముపై నియమింపబడెను.

ఈమె ఏ యింటికి వెడలినను ఆ యింటి గదిలోని గడియారము తప్పక ఆగిపోవుచుండెను. ఇందువలన ఆ స్త్రీని పరీక్షించిరి కొంతనుండి చర్మములోనుండు రసనాద పదార్థములవలన పలువిధములగు లోహముల యందిట్టి మార్పుగలుగుచుండునని డాక్టరు తెలిపెను•

* * * * *

పంజాబునందలి [illegible] క్రిందిగానులు నాటే శాసన సభ [illegible] జయమొందిరి. [illegible] బస్స అను [illegible] అయి నొందియుండెనుకదా! ఇపుడు రాంజే [illegible] సభ్యులు [illegible] జయమొందెను.

[illegible] నొక [illegible] (హంగరి) శాసన సభకెన్ను [illegible]•

* * * * *

[illegible] ప్రభుత్వము [illegible] కొంతవెండి [illegible] యించుచున్నారు.

* * * * *

[illegible] జిల్లాలో [illegible] నిర్బంధింపబడిరి•

* * * * *

[illegible] ప్రాంతములో ఇప్పుడు శాంతి నెలకొల్పబడినది.

* * * * *

వివిధవార్తలు

మరణ శిక్షలు

రష్యా ప్రభుత్వమువారు యెనమండుగురికి సర్ణ రజిత [illegible] విదేశములకు ప్రోగుచేసిరని మరణశిక్షనొసగిరి. [illegible] గురిని [illegible] నుండి వెడలగొట్టిరి

సత్యాగ్రహ సంఘాధ్యక్షులు

రాంనాయి కద్దూరుగారు అరెస్టు చేయబడుటచే వారి స్థానే సాంబమూర్తి చందుపాగాదు నియమింపబడిరి.

కలకత్తా యునివర్సిటీపై దాడి

కలకత్తా యూనివర్సిటీపై పోలీసు దాడిగూర్చి విచారించుటకు శిష్టసభయు కార్యనిర్వాహక సభయును కలిసి నొక విచారణ సంఘమును ఏర్పాటు చేసియుండెను• కమిటీవారు పోలీసువారి చర్యలకు అన్యాయమని అభిప్రాయపడిరి•

అలెగ్జాండరుగారు

వీరు కొన్నిరోజులనుండి సంధికై ప్రయత్నించుచున్నారు.కదా! వీరు నైని చెరసాలకు వెడలి జవాహారిలాలు గారిని సందర్శించుటకై కోరగ జైలు అధికారులు అనుమతి నొసగలేదు. మోతీలాలుగారిని దర్శించుటకు వచ్చూరి వెడలి యున్నారు.

రాందాసు గాంధీగారు

మహాత్మాజీపుత్రులగు వీరు సెప్టెంబరు ౨౦ వ తేదిని సబర్మతీ జేలునుండి విడుదల చేయబడిరి•

గాంధీ జయంతి

మహాత్మాజీ జయంతి కలకత్తా బొంబాయి అహమదాబాదు సూరతు మున్నగు పట్టణములలో జరుపబడినది. కొన్ని పట్టణములలో స్వదేశీ ప్రదర్శనముల నెలకొల్పి గాంధీవారము జరుపబడుచున్నది.

కా. నాగేశ్వరరావుగారు

వీరిని శనివారమువారు [illegible] జేలునుండి విడుదల చేయగనే మోటారుపైన మద్రాసునకువచ్చిరి. ఆంధ్ర పత్రికా కార్యాలయ యుద్యోగులు వీరికి సన్మానించిరి? ప్రశంసాపద్యములు చదువబడెను• దానికి పంతులుగారు తగుజవాబు నొసగిరి.

గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జె. ఆర్. మూర్తి	గౌలిగూడ
2 నా. గౌరీశంకరవర్మ	రెసిడెన్సీబజారు
3 కాశీదాసు బి పురోహిత్	,,
4 డి. యస్. మెహతా పత్తరు మసీదు ఎదుట	గౌలిగూడ
5 భవానీ అండుకో నల్లగొండ	

గోలకొండ పత్రిక

తూప్రు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరము చందా

		రు. ౭-౦-౦
అర్ధ	,,	౩-౧౨-౦
విడి పత్రిక		౦-౧-౬

Prin   and Published by G Ramakrishna Reddy at Golkonda Power Press, Hyderabad, Dn. Editor K. Balakrishna Reddy